
సాక్షి
పల్నాడు
మంగళవారం । 14 । నవంబర్ । 2023



గండాలయ స్వామికి పూజలు

మంగళగిరి : గండాలయస్వామి కొండపైన సోమవారం భక్తులు బారులు తీరారు. అమావాస్య కావడంతో అఖండ దీపారాధన చేసి పూజలు నిర్వహించారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 3,422 క్యూసెక్కులు విడుదల చేశారు.కొమ్మమూరు కాల్వకు 1,520 క్యూసెక్కులు వదిలారు.



అమ్మవారి సేవలో హైకోర్టు జడ్జి

పిట్టలవానిపాలెం : చందోలు బగళాముఖి అమ్మను ఏపీ హైకోర్టు జడ్జి సుజాత దర్శించుకున్నారు. తెనాలి నుంచి జడ్జి శ్రీధర్, బాపట్ల కోర్టు జడ్జిలు వాణి, రుక్మిణి అమ్మవారిని దర్శించుకున్నారు.

వరాల వరికపూడిశెల

- ఎట్టకేలకు సాకారం
- సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా రేపు పనులు ప్రారంభం
- 70 ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన ప్రాజెక్టు
- అన్ని అనుమతులూ సాధించిన రాష్ట్ర ప్రభుత్వం
- నిర్మాణం పూర్తయితే మూడు నియోజకవర్గాలు సస్యశ్యామలం



వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించే ప్రదేశాన్ని చూపుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. చిత్రంలో మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఫైల్)

సాక్షి, నరసరావుపేట: పల్నాటి ప్రజల చిరకాల కల నెరవేరబోతోంది. వెనకబడిన ప్రాంతమైన పల్నాడు చెంతనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నా.. ఈ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటికి కటకటలాడుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఆరు దశాబ్దాలు దాటినా పరిస్థితిలో మార్పు లేదు. సాగర్ నిర్మాణ సమయంలోనే ఈ ప్రాంత నీటి సమస్యను గుర్తించిన జలవనరుల శాఖ నిపుణులు.. పల్నాడు ప్రాంతానికి తాగు, సాగునీరు అందించేందుకు వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించాలని అప్పటి ప్రభుత్వానికి సూచించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వరికపూడిశెలకు చేరుతాయి. ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తే వెల్దుర్తి, బొల్లాపల్లి, మాచర్ల, దుర్గి, కారంపూడి, యర్రగొండపాలెం మండలాల్లో 1.25 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు, లక్ష మందికి తాగునీరూ అందుబాటులోకి వస్తుందని ప్రతిపాదించారు. ఇన్నాళ్లకు ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులూ సాధించి బుధవారం పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేయనున్నారు.

కేంద్రాన్ని ఒప్పించి..

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువన 40 కిలోమీటర్ల దూరంలో నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రధాన ప్రాంతంలో ఈ వరికపూడిశెల వాగు ఉంది. ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్నా కేంద్ర అటవీ, పర్యావరణ, వన్య ప్రాణ సంరక్షణ శాఖల నుంచి అనుమతులు

ఇదీ ప్రాజెక్టు స్వరూపం

ప్రాజెక్టు తొలిదశ పనుల అంచనా వ్యయం :	3,740 కోట్ల రూపాయలు
రెండో దశ పనుల అంచనా వ్యయం :	3,400 కోట్ల రూపాయలు
సాగునీరు అందే విస్తీర్ణం :	1,25,000 ఎకరాలు
తాగునీరు పొందే జనాభా :	1,00,000

తప్పనిసరి. ఈ విషయం తెలిసినా గత పాలకులు అనుమతుల జోలికి వెళ్లకుండా శంకుస్థాపనతోనే ప్రజలను మభ్యపెట్టే యత్నం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక అధికారులు, ప్రజాప్రతినిధులను ఢిల్లీకి పంపి కేంద్ర మంత్రులతో పలు దఫాలు చర్చలు జరిపేలా చూశారు. టైగర్ రిజర్వ్ ఫారెస్టు నుంచి నాలుగు కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం కోసం 19.13 హెక్టార్ల అటవీ భూమిని కేంద్రం కేటాయించేలా చేశారు. ఇందుకు ప్రతిఫలంగా దుర్గి మండలం ఓబులేశునిపాలెం గ్రామంలో 21 హెక్టార్ల ప్రభుత్వ భూమిని అటవీశాఖకు బదిలీ చేశారు. దీంతోపాటుగా ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని కేంద్రానికి తెలియజెప్పి అన్ని అనుమతులూ తీసుకొచ్చారు. వరికపూడిశెలవాగు కుడి గట్టుపై పంప్‌హౌస్ నిర్మాణానికి..



వెల్దుర్తి మండలంలోని గంగలకుంట సమీపంలో వరికపూడిశెల నిర్మించే ప్రదేశం

టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో నాలుగు కిలోమీటర్ల పొడవున పైపులైన్ నిర్మాణానికి వన్యప్రాణ సంరక్షణ శాఖ నుంచి గ్రీన్‌సిగ్నల్ పొందారు. దీనికోసం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విశేష కృషి చేశారు.

డీపీఆర్, టెండర్ల ప్రక్రియ పూర్తి

వరికపూడిశెల పథకాన్ని రెండుదశల్లో నిర్మించనున్నారు. మొదటి దశ పూర్తయితే వెల్దుర్తి మండలంలోని గంగలకుంట గ్రామం సమీపం నుంచి లిఫ్ట్ ద్వారా 1.547 టీఎంసీల నీరు ఎత్తి పోసి, పంట పొలాలు, తాగునీటికి సరఫరా చేయనున్నారు. రోజుకు 281 క్యూసెక్కుల పరిమాణంలో నీటిని లిఫ్ట్ చేయనున్నారు. రూ.340.26 కోట్ల విలువైన ఈ పనులకు సంబంధించి డీపీఆర్, టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మెగా ఇంజినీరింగ్ సంస్థ పనులు చేపట్టనుంది. ఎత్తిపోతల ద్వారా తరలించే నీటిని వెల్దుర్తి మండలం వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపాళ్ల, సిరిగిరిపాడు, బొదిలవీడు, గంగులకుంట, లోయపల్లి గ్రామాల పరిధిలో 24,900 ఎకరాలకు సరఫరా చేయనున్నారు. పైపులైన్ల ద్వారా నీటిని తరలించడం వల్ల సరఫరా నష్టాలు ఉండవని.. ఆయకట్టుకు సమర్థంగా నీటిని అందించవచ్చునని అధికారవర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో పైపులైన్ల ద్వారా ఆయకట్టుకు నీళ్లందించే తొలి ఎత్తిపోతల వరికపూడిశెల కావడం గమనార్హం. ఈ మొదటి దశ పనులతో సుమారు 20 వేల మందికి తాగునీరు ఇవ్వనున్నారు. రెండో దశలో సుమారు రూ.3,400 కోట్లతో పనులు చేపట్టేందుకు ఇప్పటికే డీపీఆర్‌ను అధికారులు రూపొందించారు. ఇందులో లిఫ్ట్ ద్వారా రోజుకు 858 క్యూసెక్కుల పరిమాణంలో 6.32 టీఎంసీల నీటిని ఎత్తిపోయనున్నారు. రెండో దశ ద్వారా మాచర్ల నియోజకవర్గంలో వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండాలు, వినుకొండ నియోజకవర్గంలో బొల్లాపల్లి, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలాల పరిధిలో 1,00,463 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వనున్నారు. సుమారు 80 వేల మందికి తాగునీరు ఇవ్వనున్నారు. వరికపూడిశెల రెండు దశల నిర్మాణం పూర్తయితే మొత్తంగా సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి తాగునీరు అందనుంది.

పల్నాడును సుభిక్షం చేసే దిశగా

పల్నాడు ప్రజల చిరకాల కోరికైన వరికపూడిశెల ప్రాజెక్టు పనులకు సీఎం జగనన్న శంకుస్థాపన చేయనుండడం సంతోషకరం. ఈ ప్రాజెక్టు పూర్తయితే పల్నాడు సుభిక్షం కానుంది. గత పాలకులు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయకుండా ప్రజలను వంచించారు. ఈ ప్రాంతంపై అపార అభిమానం కలిగిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని అడ్డంకులూ తొలగించి బుధవారం పనులు ప్రారంభించి తన చిత్తశుద్ధిని మరోసారి చాటుకుంటున్నారు.

– పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే

గర్వంగా ఉంది

వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ఎంతో కీలకమైన అటవీ పర్యావరణ, వన్యప్రాణ సంరక్షణ శాఖ అనుమతులను తీసుకోకుండా గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టింది. దీనిని గుర్తించిన సీఎం వైఎస్ జగన్ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అవసరమైన అన్ని అనుమతులూ సాధించారు. ఆ ప్రయత్నంలో నేను భాగస్వామి కావడం ఎంతో గర్వంగా ఉంది. ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకొనే అవకాశం లభించింది.

– లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎంపీ

వైఎస్సార్ కలను జగన్ సాకారం చేస్తున్నారు



పల్నాడు ప్రాంత రైతుల దుస్థితిని గమనించి వైఎస్సార్ వరికపూడిశెలకు 2008లో శంకుస్థాపన చేశారు. ఆయన అకాల మరణంతో అది ఆచరణ రూపం దాల్చలేదు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక రైతుల చిరకాల కల సాకారమవుతోంది.

– ఎస్.హనిమిరెడ్డి, రైతు, శిరిగిరిపాడు, వెల్దుర్తి మండలం

గతంలో శంకుస్థాపనతోనే సరి..

వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వమైతే ప్రజలను నిలువునా వంచించింది. కేంద్రం నుంచి ఎటువంటి అనుమతులూ లేకుండానే వరికపూడిశెలకు శంకుస్థాపన చేసి ఈ ప్రాంతం ప్రజలను మభ్యపెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో మాచర్లలో కరువు దీక్ష చేపట్టారు. ఆ సమయంలో తాము అధికారంలోకి వస్తే పల్నాడును సస్యశ్యామలం చేసే వరికపూడిశెల ప్రాజెక్టును ఖచ్చితంగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత కీలకమైన వరికపూడిశెల ప్రాజెక్టుపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం పనులు ప్రారంభించనున్నారు.

బస్సు యాత్రతో ప్రజలకు మరింత చేరువ

- జరిగిన మేలును వివరించడమే ఉద్దేశం
- ఈనెల 22న సత్తెనపల్లిలో వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర, బహిరంగ సభ
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో బహిరంగ సభకు స్థల పరిశీలన చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, నాయకులు

సత్తెనపల్లి: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చామని, జరిగిన అభివృద్ధిని, సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు సూచించారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలు, నవరత్న పథకాలతో ప్రజల ముంగిటకే పాలన వచ్చిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఈనెల 22న వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర, బహిరంగ సభ జరుగుతుందని, అందుకు తగ్గట్టుగా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారు. ఆదివారం అంబటి ముఖ్య నాయకులతో కలిసి పట్టణంలోని తాలూకా సెంటర్‌లోని బహిరంగ సభ ప్రదేశాన్ని పరిశీలించారు. సామాజిక బస్సు యాత్ర విజయవంతంపై పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. బీసీ డిక్లరేషన్‌తో సరికొత్త చరిత్రకు నాంది పలికినట్లు పేర్కొన్నారు. జరిగిన మేలు ప్రజలకు చెప్పేందుకు బస్సుయాత్ర ఉపయోగ పడుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని యాత్రను జయప్రదం చేయాలని కోరారు. అంబటితోపాటు వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కర్‌రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, రెడ్డిగూడెం కరీముల్లా, నాయకులు తదితరులు ఉన్నారు.

16న నియోజకవర్గ స్థాయిలో సన్నాహక సమావేశం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఈనెల 16న ఉదయం 9 గంటలకు నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం జరగనుంది. సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు హాజరు కావాలని మంత్రి అంబటి కార్యాలయవర్గాలు కోరాయి. బస్సు యాత్రపై చర్చించనున్నట్టు వెల్లడించాయి.

పర్యావరణ విర'జాజి'

- కారంపూడి వాసికి 'సాక్షి' ఎక్స్‌లెన్స్ అవార్డు
- 16న హైదరాబాద్‌లో ప్రదానం



అడవిలో ఏరిన ప్లాస్టిక్ వ్యర్థాలను గోతంలోకి ఎత్తుతున్న జాజి(ఫైల్)

కారెంపూడి: పల్నాడు జిల్లా కారెంపూడికి చెందిన కొమెర అంకారావు (జాజి) ప్రతిష్టాత్మక 'సాక్షి' ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో పర్యావరణ విభాగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈనెల 16వ తేదీ హైదరాబాద్ జూబ్లీ హిల్స్, ఫిల్మ్ నగర్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా ఈ అవార్డును స్వీకరించవల్సిందిగా కోరుతూ సాక్షి మీడియా గ్రూప్ నుంచి జాజికి వర్తమానం అందింది.

ప్రకృతికి ఏది చేస్తే అది తిరిగి ఇచ్చేస్తుంది

ఈ సందర్భంగా జాజి మాట్లాడుతూ అవార్డు రావడం పై సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతికి ఏది చేస్తే అది మనకు తిరిగి ఇచ్చేస్తుందని చెప్పారు. ఓ మొక్క నాటితే అది ఫలానిస్తుందని, చెట్లను నరికివేస్తే కర్మఫలితం అనుభవించక తప్పదని స్పష్టం చేశారు. ప్రకృతి చల్లగా ఉంటేనే మానవాళి సుభిక్షంగా ఉంటుందని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ అవార్డును కూడా ప్రకృతి మాత వరంగానే భావిస్తానని వెల్లడించారు. ప్లాస్టిక్ నివారణకు, అడవుల పరిరక్షణకు అందరం పాటుపడాలని హితవుపలికారు.



కార్తిక సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

అమరావతి: అమరేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి కార్తిక మాసం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈఓ వేమూరి గోపినాథశర్మ తెలిపారు. సోమవారం సీఐ ఎ.వి బ్రహ్మం, పోలీసు అధికారులతో కలిసి ఈఓ క్యూలైన్‌లు, స్నానఘాట్‌లను పరిశీలించారు. అనంతరం ఏర్పాట్ల గురించి విలేకరులతో మాట్లాడారు. పంచారామాలు సందర్శించే వారికి దర్శనం త్వరగా పూర్తయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. కార్తిక మాసంలో పౌర్ణమి, సోమ, ఆదివారాల్లో ఉదయం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, మిగిలిన రోజులలో ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఆలయం తెరిచి ఉంటుందని వివరించారు. భక్తుల పరోక్షంలో కార్తికమాస నిత్యాభిషేక పథకం ద్వారా అమరేశ్వరస్వామికి నెలరోజులపాటు ప్రథమ అభిషేకాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి ఆది, సోమవారాలలో అమరేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలను ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులకు వసతి, ఉచిత దర్శనం కల్పించడంతోపాటు ఉచిత ప్రసాదం పరిమితస్థాయిలో అన్నప్రసాదం అందించనున్నట్టు వెల్లడించారు. స్నాన ఘట్టాలలో తాత్కాలిక మరుగుదొడ్లు,స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. స్నాన ఘట్టాలలో ప్రత్యేక షవర్లను ఏర్పాటు చేశామని వివరించారు. క్రోసూరు రోడ్డు జంక్షన్ వద్ద విద్యుద్దీపాలతో స్వాగత తోరణం, దక్షిణరాజగోపురానికి ప్రత్యేక అలంకరణ చేశామని చెప్పారు.



విద్యుద్దీప అలంకరణలో దక్షిణ రాజగోపురం

మొదలైన పంట కోత ప్రయోగాలు

నాలుగు పంటల్లో 130 ప్రయోగాలు

కొరిటెపాడు(గుంటూరు) : ఖరీఫ్ దిగుబడులు అంచనా వేయడానికి ప్రణాళిక శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలో పంటకోత ప్రయోగాలు మొదలయ్యాయి. ఈ–క్రాప్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం అమలు చేస్తూ పెద్ద ఎత్తున పరిహారం కూడా ఇస్తుండటంతో పంట కోత ప్రయోగాలకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. కొన్ని పంటలకు వాతావరణ బీమా, మరికొన్ని పంటలకు దిగుబడుల ఆధారంగా ఫసల్‌బీమా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కొన్ని పంటలకు గ్రామం యూనిట్‌గా, మరికొన్ని పంటలు మండలం యూనిట్‌గా, ఇంకొన్ని పంటలు జిల్లా యూనిట్‌గా తీసుకున్న నేపథ్యంలో పంట కోతలకు ప్రాముఖ్యం నెలకొంది. ఈ క్రమంలో ఎంపిక చేసిన గ్రామాలు, సర్వే నంబర్ల పంట పొలాల్లో నిర్ణీత కొలతల్లో పంట కోసి వాటి దిగుబడులను పారదర్శకంగా లెక్కించి నమోదు చేయనున్నారు. నాలుగు పంటల్లో 130 ప్రయోగాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు సోమవారం 'సాక్షి'కి తెలిపారు. 130 ప్రయోగాలకు సంబంధించి 65 ప్రయోగాలు ప్రణాళిక శాఖకు చెందిన ఏఎస్‌ఓలు చేయనున్నారు. మరో 65 ప్రయోగాలు వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది నిర్వహించి దిగుబడులు అంచనా వేయనున్నారు. నివేదికలను ప్రణాళిక శాఖ ప్రభుత్వానికి పంపనుంది. వరిలో అత్యధికంగా 54, పత్తిలో 36, మిరపలో 27, మినుములో 13 ప్రయోగాలు నిర్వహించనున్నారు.

అరవిరిసిన కాంతులు



ఆకాశం అరవిరిసిన కాంతులతో ప్రజ్వరిల్లింది. వెలుగు దివ్వెల వైభవంతో తేజరిల్లింది. కొత్త ఆశలతో కోటి దీపాలు మిలామిలా మెరుస్తుండగా.. దీపావళి ధూంధాంగా సాగింది. పటాకుల చప్పుళ్లు.. పిల్లాపాపల కేరింతలతో వేడుక ఆనందాలను పంచింది. చిన్న పెద్ద, ముసలి, ముతకా తేడా లేకుండా అంతా ఒక్కచోట చేరి చేసిన సంబరం అంబరాన్నంటింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి నిర్వహించిన దీపావళి కొత్త ఉత్సాహాన్ని తెచ్చింది. గుంటూరు నగరంలో బాణసంచా కాలుస్తున్న కుటుంబాన్ని చిత్రంలో చూడొచ్చు.

– పాతగుంటూరు/విజయవాడ



రాజగోపురం జిగేల్.. బాణసంచా కాంతుల్లో ధగధగలాడుతున్న విజయవాడ దుర్గగుడి రాజగోపురం

ప్రేమించలేదని బీటెక్ విద్యార్థినిపై కత్తితో దాడి

శావల్యాపురం: ప్రేమించాలని బీటెక్ విద్యార్థినిని వేధించిన యువకుడు ఆమెపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన మండలంలోని ముండ్రువారిపాలెం గ్రామంలో జరిగింది. ఎస్సై తుళ్ళూరి తిరుపతిరావు కథనం ప్రకారం.. ముండ్రువారిపాలెంనకు చెందిన విద్యార్థిని గతంలో విజయవాడలో చదివింది. ఆ సమయంలో అదే కళాశాలలో చదివిన యువకుడు లింగాల దుర్గా ప్రసాద్ పరిచయమయ్యాడు. ప్రేమించాలంటూ విద్యార్థిని వెంట పడ్డాడు. ఆరు నెలల క్రితం విద్యార్థిని సెల్‌ఫోన్ నంబరు కనుక్కుని ఫోన్ చేయటం ప్రారంభించాడు. దీంతో విద్యార్థిని తాను ప్రేమించడం లేదని చెప్పడంతో దుర్గాప్రసాద్ కక్షకట్టాడు. ప్రస్తుతం ఒంగోలు క్విజ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థిని దీపావళికి స్వగ్రామం వచ్చిందని తెలుసుకున్న దుర్గాప్రసాద్ నేరుగా ఇంటికే వచ్చి విద్యార్థినిని బయటకు పిలిచి గొంతు కింద భాగాన కత్తితో దాడి చేశాడు. కుటుంబ సభ్యులు విద్యార్థినిని వినుకొండలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. నిందితుడు లింగాల దుర్గాప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

న్యూస్‌రీల్

17న జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు

గుంటూరు వెస్ట్ (క్రీడలు) : గుంటూరు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన స్థానిక బీఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు అండర్–12, 14, 16 బాలబాలికల అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 60, 100, 300, 600, 1,000 మీటర్ల పరుగు పందెంతోపాటు లాంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. వయస్సు ధ్రువీకరణ పత్రంతోపాటు ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు.

నేడు అందుబాటులో మైనార్టీస్ కమిషన్

మంగళగిరి : నగరంలోని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ కార్యాలయంలో విచారణ కోసం కమిషన్ మంగళవారం అందుబాటులో ఉంటుందని చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీల క్యాటగిరి కిందకు వచ్చే ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, పారసీలు తాము ఎదుర్కొంటున్న అన్ని రకాల సామాజిక సమస్యలను, ఫిర్యాదులను కమిషన్‌కు రాతపూర్వకంగా, నేరుగా తెలపవచ్చునని వివరించారు. కమిషన్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు భవిష్యనిధి పెన్షన్ అదాలత్


గుంటూరు ఎడ్యుకేషన్ : గుంటూరు కృష్ణనగర్‌లోని భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పీఎఫ్ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని పీఎఫ్ పెన్షనర్లు వారి ఫిర్యాదులు, దర్యాప్తులను నేరుగా భవిష్యనిధి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్న పెన్షన్ అదాలత్‌లో సమర్పించవచ్చని తెలిపారు. వ్యక్తిగతంగా హాజరు కాలేని వారు ఆన్‌లైన్, వాట్సాప్, వెబ్ మార్గాల ద్వారా పంపవచ్చని సూచించాయి. ro.guntur@epfindia.gov.inతో పాటు వాట్సప్ నంబరు 9494657469కు పంపాలని తెలిపారు. ల్యాండ్‌లైన్ నంబర్లు 0863–2344106, 2232921 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు. అదే విధంగా వెబ్ ఎక్స్ ఐడీ 26438264450, పాస్ కోడ్ epfo@1234 ద్వారా లాగిన్ కావాలని తెలిపారు. పీఎఫ్ పెన్షన్ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవం



తెనాలి: బాలల దినోత్సవం సందర్భంగా చిల్డ్రన్ ఫిలిం సొసైటీ, తెనాలి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి 30 వరకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు జరపనున్నారు. గాంధీనగర్‌లోని ది కల్చరల్ ఫిలిం సొసైటీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సొసైటీ నిర్వాహకులు బి.లలితానంద ప్రసాద్, బొల్లిముంత కృష్ణ వివరాలను తెలియజేశారు. బుర్రిపాలెంరోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూలు ఆవరణలోని ఏవీఎస్ కళావేదికలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉత్సవాలను ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ఫిలిం సొసైటీల ద్వారా ఆయా ప్రాంతాల్లోనూ బాలల చిత్రాల ప్రదర్శన 30వ తేదీ వరకు జరుగుతుందని వివరించారు. బాలల మనోవికాసానికి దోహదపడే చిత్రాలకు తల్లిదండ్రులు బిడ్డలతో సహా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇస్కఫ్ కార్యదర్శి శ్రీకాంత్, కవి, రంగస్థల నటుడు పాతూరి సుబ్రహ్మణ్యం, చైతన్య పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,400, గరిష్ట ధర రూ.3, 200, మోడల్ ధర రూ.2,700 వరకు పలికింది.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 524.60 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 841.50 అడుగుల వద్ద ఉంది.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



సుమంత్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: సత్తెనపల్లి వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. క్రోసూరుకు చెందిన కిరాణా వ్యాపారి కోటా భాస్కర్ పెద్ద కుమారుడు సుమంత్(20) చెన్నై బీటెక్ చదువుతున్నాడు. దీపావళికి ఇంటికి వచ్చాడు. తల్లిదండ్రులతో కలసి సత్తెనపల్లి వెళ్లి వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మృతదేహాన్ని సందర్శించారు.

వాటర్ ట్యాంకర్స్ సప్లయ్ చేయబడును
5000 లీటర్ల ట్యాంక్స్ రెడీగా ఉన్నాయి. కావాల్సిన వారు సంప్రదించగలరు
శ్రీ విష్ణుప్రియ ఇంజనీరింగ్ వర్క్స్
కంచికచర్ల, ఎన్.టి.ఆర్. జిల్లా.
ప్రొ॥ బండి విజయ్ కుమార్
ఫోన్స్: 98484 67557, 83092 04760

వావిలాలనగర్‌లో టీచర్ ఇంట్లో చోరీ

సత్తెనపల్లి: స్థానిక వావిలాల నగర్‌కు చెందిన ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ ఘటన సోమవారం వెలుగు చూసింది. వివరాలు.. దీపావళిని పురస్కరించుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుడు లక్ష్మానాయక్ కుటుంబ సభ్యులతో విజయవాడ వెళ్లాడు. ఇంట్లో ఎవ్వరూ లేరని పసిగట్టిన గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంటిలోని లాకర్‌లో భద్రపరిచిన 56 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒకటిన్నర కేజీ వెండి వస్తువులు, రూ.40 వేలు అపహరించుకుపోయారు. బాధితుడు సోమవారం తిరిగి రావడంతో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం జరిగిన ఆనవాళ్ళు కనిపించటంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణ సీఐ పీ.ప్రభాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు సేకరించింది.

Indian Bank ALLAHABAD
గుజ్జనగుండ్ల బ్రాంచి, 4-20-12, లంగరోడ్డు, గుంటూరు-522006.
ఫోన్: 9912223818. E-mail: gujjangundla@indianbank.co.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన "APPENDIX - IV-A" [See proviso to rule 8(2) & 9(6)]
[illegible]
www.mstcecommerce.com ... MSTC LTD. ... ibapi.in ... 011-41106131 ...
తేదీ: 14-11-2023 ... ఇండియన్ బ్యాంక్, గుజ్జనగుండ్ల బ్రాంచి, గుంటూరు.

సీఎం వైఎస్ జగన్ పర్యటన విజయవంతం చేయండి



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన ప్రభుత్వ విప్ పీఆర్కే, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

- మంత్రి అంబటి రాంబాబు
- సభా వేదిక, హెలిప్యాడ్ పరిశీలన
- మంత్రి వెంట ఎంపీ లావు, ప్రభుత్వ విప్ పీఆర్కేలు

మాచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కోరారు. వరికపూడిశెల ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బుధవారం రానున్న నేపథ్యంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సభా వేదిక, హెలిప్యాడ్‌లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వేదిక వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టాక అభివృద్ధి, సంక్షేమంతో సీఎం వైఎస్ జగన్ ముందుకెళ్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే 70 ఏళ్లుగా నాగార్జున సాగర్ ప్రాంతంలో వెనుకబడిన, కరువు మండలాలకు వరికపూడిశెల కల నెరవేర్చబోతున్నారని పేర్కొన్నారు. వందలాది కోట్ల రూపాయలను రైతాంగం కోసం కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా రాజీ పడకుండా వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ అనుమతులు తీసుకొచ్చినట్లు వివరించారు. ఇటువంటి కార్యక్రమాన్ని గతంలో ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తరువాత, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ రైతుల ప్రయోజనాల గురించి ఆలోచన చేశారని వివరించారు. 1.20 లక్షల ఎకరాలకు నీళ్లందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. దీనిని అందరూ స్వాగతించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. అడుగడుగున పల్నాడు ప్రజలకు మేలు చేస్తుందన్నారు. వీరి వెంట జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, రాష్ట్ర డైరెక్టర్ ఉప్పల పాటి జానీ, కె.కోటయ్య పాల్గొన్నారు.

సభా వేదిక పరిశీలన



సభావేదిక వద్ద ప్రభుత్వ విప్ పిన్నెల్లితో చర్చిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్

మాచర్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్న సభా వేదికను జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్ సోమవారం పరిశీలించారు. ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరికపూడిశెల ప్రాజెక్టు శంకుస్థాపన, అనంతరం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో సీఎం సభను విజయవతంకు కృషి చేయాలని సూచించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సభా స్థలి, హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించి జిల్లా అధికారులతో వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మూడు జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి చర్చించారు.

ముఖ్యమంత్రి సభకు తరలిరావాలి

వైఎస్సార్ సీపీ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

వెల్దుర్తి: వరికపూడిశెల కల సాకారం చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 15వ తేదీ మాచర్లకు వస్తున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైఎస్సార్ సీపీ మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ నాయకులతో సోమవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ వరికపూడిశెల లిఫ్టును ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ఎంతో కాలంగా పల్నాడు ప్రజలు ఎదురుచూస్తున్న కష్టాలు తీరనున్నాయని పేర్కొన్నారు. సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపేందుకు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అటవీ, పర్యావరణ అనుమతులు తీసుకొచ్చి రేపు శంకుస్థాపన చేసేందుకు తరలివస్తున్నార పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి మేకల కోటిరెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, మండల పరిషత్ అధ్యక్షులు చింతా శివరామయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అలుగుమల్లి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రూప్లీ బాలునాయక్, మండ్లి పెద మల్లుస్వామి, పార్టీ మండల అధ్యక్షులు కోట్ల పాపిరెడ్డి, సర్పంచులు పిన్నెల్లి వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, సైదారెడ్డి, పంగులూరి లక్ష్మయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు కాంతారావు, గాలి వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అయ్యన్న, ఏగయ్య, హనుమానాయక్, పిచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, సబ్బసాని కోటిరెడ్డి, రవీంద్ర, యర్రబ్బాయ్, బలిగొడుగుల శ్రీనివాసరెడ్డి, లచ్చిరెడ్డి, అంజిబాబు, అంకిరెడ్డి, చింతా ఆదినారాయణ, తోట ఆంజనేయులు, నల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య



మృతుడు గంగిరెడ్డి (ఫైల్)

నాదెండ్ల: ఆర్థిక బాధలతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దీపావళి రోజున నాదెండ్ల మండలం సాతులూరు రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే, సివిల్ పోలీసులు తెలిపిన వివరాలు.. రొంపిచర్ల మండలం అలవాల గ్రామానికి చెందిన బద్దూరి గంగిరెడ్డి(33) ఐదేళ్లుగా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రెండేళ్ల క్రితం ఈపూరు మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన లావణ్యతో వివాహమైంది. వీరికి ఐదు నెలల పాప ఉంది. గత నెల 23న దసరా పండుగ సెలవులపై భార్య, పాపతో అలవాల చేరుకున్నాడు. ఇటీవల కుటుంబ సభ్యులందరూ తిరుపతి వెళ్లేందుకు బయలుదేరగా, నాకు పని ఉంది మీరు వెళ్లడంటూ గ్రామంలోనే ఉండిపోయాడు. తనకు కంపెనీ పని ఉందంటూ నాలుగైదు రోజుల క్రితం నరసరావుపేటలో ఓ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. దీపావళి పండుగకు ఇంటికి వెళ్లకుండా ఆదివారం ఉదయం 10 గంటలకు ద్విచక్రవాహనంపై సాతులూరు రైల్వే స్టేషన్ వద్దకు వచ్చాడు. తన సోదరి సంధ్యకు ఫోన్ మెసేజ్ పంపాడు. తాను బతకనని, కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని మెసేజ్ చేశాడు. ఆతర్వాత కొద్దిసేపటికి సాతులూరు రైల్వే స్టేషన్ పట్టాలపై చేరుకున్నాడు. ఆసమయంలో గుంటూరు–గుంతకల్లు వెళ్లే పాసింజర్ కిందపడ్డాడు. దీంతో ఘటనా స్థలంలోనే లింగారెడ్డి మృతి చెందాడు. రైల్వే కీమెన్ కోటేశ్వరరావు పట్టాలపై మృతదేహాన్ని గుర్తించి అధికారులకు సమాచారమిచ్చాడు. రైల్వే సీఐ పి.శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీనునాయక్, చిలకలూరిపేట రూరల్ సీఐ అశోక్‌కుమార్, నాదెండ్ల ఎస్ఐ జె.బలరామిరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. స్టేషన్ మాస్టర్ కుమారరాజా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో క్రికెట్ బెట్టింగ్‌ల కారణంగా నష్టపోయి రూ.40 లక్షలు అప్పులపాలుకాగా తండ్రి లింగారెడ్డి తీర్చాడు. ఇటీవల ఐపీఎల్ ప్రారంభం కావటంతో బెట్టింగ్‌లకు అలవాటు పడి తీవ్రంగా నష్టపోయాడు. దీంతో కలత చెందిన లింగారెడ్డి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.

అంధత్వ సమస్యల పరిష్కారానికి కృషి

- బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ
- కొత్త రెడ్డిపాలెం, పాత రెడ్డిపాలెం గ్రామాల్లో బజరంగ్ నేత్ర జ్యోతి వైద్య శిబిరం
- 903 మందికి నేత్ర వైద్య పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు



వైఎస్ జగన్ ప్లకార్డులతో వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులతో అంబటి మురళీకృష్ణ



దివ్యాంగురాలు రజియా సుల్తానాకు ట్రై సైకిల్ బహూకరణ

చేబ్రోలు: కంటి సమస్యలతో బాధపడేవారికి ఊరట కలిగించి, వారిలో చీకట్లను పారదోలి, తిరిగి వెలుగును ఇచ్చే కార్యక్రమంగా బజరంగ్ నేత్ర జ్యోతి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పని చేస్తోందని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం, పాతరెడ్డిపాలెం గ్రామాల్లో ఆదివారం బజరంగ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నేత్ర జ్యోతి కార్యక్రమం ద్వారా 903 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక పెద్దలతో కలసి అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ కంటిచూపు చాలా ముఖ్యమైందని తెలిపారు. అంధత్వ సమస్యల పరిష్కారానికి బజరంగ్ కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాల స్ఫూర్తితో బజరంగ్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. గత 11 నెలలుగా 12 వేల మందికి పైగా ప్రజలకు నేత్ర జ్యోతి ద్వారా వైద్య పరీక్షలు చేయించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశామని వివరించారు. శిబిరంలో కళ్లజోళ్లు అవసరమని నిర్ధారణ అయిన వారికి కేవలం ఏడు రోజుల్లోనే వారి లోపం ఆధారంగా సిద్ధం చేసి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిల్స్, కంటి పరీక్షలు

కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు రజియా సుల్తానాకి ట్రై సైకిల్ బహూకరించి, కంటి పరీక్షలు చేయించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. కంటి పరీక్ష కోసం వచ్చిన దివ్యాంగుడు తాళ్లూరి ఏసోబుకి కూడా ట్రై సైకిల్ బహూకరిస్తామని ప్రకటించారు. ఈ శిబిరంలో గుంటూర ట్రికాన్ క్లినిక్స్ వారి సహకారంతో గ్రామంలోని 51మందికి ఫిజియోథెరపీ సేవలు అందించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, శిబిరానికి వారి రాకపోకలకు ప్రత్యేక వాహనాలను కూడా ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆటోమొబైల్స్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం

పట్నంబజారు: నగరంలోని ఆటోమొబైల్స్ గోడౌన్‌లో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపకశాఖ ఏడీఎఫ్‌వో కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గౌరీశంకర్ థియేటర్ సమీపంలోని బాలాజీ ఆటో మొబైల్స్ గోడౌన్‌లో ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గోడౌన్‌లో ఉన్న రూ. 40 లక్షల విలువ చేసే ఆటోమొబైల్ వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు యజమాని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అయితే, అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తో జరిగిందా.. బాణసంచా వల్ల సంభవించిందా? అని తెలియాల్సి ఉంది. ప్రమాదం సంభవించిన ప్రాంతంలో ఆసుపత్రులు ఉన్న దృష్ట్యా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఏపీ

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మేరుగ, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే గిరిధర్

పట్నంబజారు(గుంటూరు): నగరంలోని 39వ డివిజన్ ఉద్యోగనగర్‌లో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు, సైడ్ డ్రెయిన్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ దేశంలోనే అభివృద్ధికి ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రగతి పనులు కూడా ప్రణాళికాబద్ధంగా చేపట్టి పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో గుంటూరు నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, దశల వారీగా పనులు చేపట్టి నగర దశదిశ మార్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి గుంటూరు నగరం పూర్తి అధ్వానంగా ఉందని తెలిపారు. అటువంటి పరిస్థితి నుంచి దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగరాన్ని ప్రగతిబాట పట్టించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ జుమ్మాబీ, మార్కెట్ బాబు, గుంటూరు– 4 క్లస్టర్ అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్, గుంటూరు– 2 క్లస్టర్ అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి, స్థానిక పార్టీ నేతలు షఫీ, మున్నా, ఏవీఎల్ మధు, పిల్లుట్ల మోహనరావు పాల్గొన్నారు.

క్వారీల్లో అప్రమత్తంగా పనులు చేయించాలి

బల్లికురవ: గ్రానైట్ క్వారీల్లో కార్మికులను అప్రమత్తం చేస్తూ పనులు చేయించాలని మైన్స్ అండ్ సేఫ్టీ డెప్యూటీ డైరెక్టర్(హైదరాబాద్) జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం బల్లికురవ సమీపంలోని ఈర్లకొండ ఇంపీరియల్ క్వారీలో కార్మికుడు గుర్రప్ప(44) విధుల్లో గాయాలపాలై చికిత్స పొందుతూ నరసరావుపేట వైద్యశాలలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఆదివారం డీడీఎంఎస్ క్వారీని, ప్రమాద స్థలాన్ని రికార్డులను పరిశీలించారు. కార్మికులకు విధులు, బాధ్యతల పట్ల ఒకేషనల్ శిక్షణతో పాటు క్వారీ నిర్వాహకులు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ప్రతిరోజు క్వారీ పరిసరాలు, రహదారుల వెంట దుమ్ము లేకుండా నీళ్లు చల్లించాలన్నారు. క్వారీలో నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, అతిక్రమిస్తే క్వారీలను సీజ్ చేస్తామని డీడీఎంఎస్ హెచ్చరించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED TEACHING STAFF
Wanted experienced teachers with latest Methodology.
English and Social Studies subject to teach up to 9th Class.
Place at Piduguralla.
Qualification: PG/Graduate with B.Ed / D.El.Ed
Send your Resume to our Mail: psrinu1966@gmail.com

కావలెను
కనుమూరి హాస్పిటల్స్ గుంటూరు నందు పనిచేయుటకు
• నియోనెటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU) నందు అనుభవం గల
• GNM, B.Sc నర్సింగ్ స్టాఫ్ (F) • వార్డ్‌బాయ్స్
• సూపర్‌వైజర్ • రిసెప్షనిస్ట్ కావలెను
సంప్రదించండి: 99624 62441

fincare Small Finance Bank
CAREER IN BANKING
HIRING FOR MULTIPLE LOCATIONS IN GUNTUR DISTRICT (OLD)
NEED STAFF FOR RURAL MICRO LOANS & GOLD LOANS
REGIONAL / BRANCH OPERATION MANAGERS & TRNASACTION OFFICER
Qualification: Any Graduate or P.G Age: 30-40 years.
Minimum 4Yrs Experience in Rural Banking, Micro Finance, and gold loans. CTC- Best in industry.
REGIONAL / BRANCH / CENTRE MANAGERS
Qualification: 10th to Any Degree. Age: 21-35 years.
Freshers are Welcome (Female candidates can apply)
Salary + Allowance + Incentive + Staff Residence.
WALK - IN ON 15.11.2023 (Wednesday)
From 10.00 AM to 4.00 PM
FINCARE SMALL FINANCE BANK
WALK IN @ PONNUR
D No:22-8-8, Kasukur Road, Near Gandhi Statue Circle, 28 Ward, Ponnur - 522124, Guntur District
Contact : 7036 973 037, 8247 805 359, 9573 821 110
WALK IN @ REPALLE
10-14-90, Murahari Veedi, Ward no 11, REPALLE, Guntur District-522265
Contact : 8341 426 807, 8247 805 359, 6304 599 573
You can also mail us : rajeeva.jr @ fincarebank.com
2 Wheeler and Driving License mandatory
Carry CV, DL, Aadhar and PAN for interview

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ ONE SITTING : 10th, 12th, B.A., B.Com, B.Sc., PG, B.Ed., Engineering, Pharmacy, Nursing, Agri, VET. From Recog. Universities (For Discont. /Drop out) Exam in Nov/Dec. WES / IQAS / EMBASSY Attestation will be done Cont: ✆ : 73383 76874

REAL ESTATE
FLAT FOR SALE
■ న్యూ కన్‌స్ట్రక్షన్ గృహ ప్రవేశానికి సిద్ధముగా ఉన్న 2BHK ఫ్లాట్స్ 7 అమ్మకానికి కలవు. పాతగుంటూరు, నందివెలుగు రోడ్డు, రైల్వే బ్రిడ్జి ప్రక్కన. 9989476707, 8247548886

PLOT FOR SALE
■ గుంటూరు బస్టాండ్‌కి 6.5.మీ బుడంపాడు రోడ్ ప్రక్కనే 15 ఎకరాలలో పూర్తి డెవలప్‌మెంట్ నందు 165చ.గ ప్లాట్లు చ.గజం రూ.8500/- మాత్రమే. 8317528192
■ బాపట్ల, చెరుకుపల్లిలో మెయిన్ రోడ్డు దగ్గర తూర్పు దిక్కు 166/196గ॥, గజం 8300 డైరెక్ట్ పార్టీ. 8341323726, 7993739039
■ గుంటూరు, విజయవాడ మహానగరాలలో అత్యంత అధునాతన నివాసయోగ్యమైన ఇళ్ళు, డ్యూప్లెక్స్ హౌసెస్ ఓపెన్ ప్లాట్లు అతితక్కువ ధరలలో లోను సౌకర్యంతో కలవు. ప్రత్యేక ఆఫర్ కోసం సంప్ర: 74161 61625

SERVICES
BUSINESS OFFER
■ తక్కువ పెట్టుబడితో మీ ఇంటి వద్దనే ఉండి అగర్‌బత్తి ప్యాకింగ్ చేయగల లేడీస్ కావలెను. జీతం: 3000-15,000వరకు. సంప్ర॥ 8977472018, 8977482018
■ మార్కెట్‌లో బాగా ప్రాచుర్యంలో ఉన్న ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆకర్షణీయమైన కమీషన్. ✆ 79976 53787

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

HOME CARE SERVICES
■ మదర్ థెరిస్సా హోమ్‌కేర్ సర్వీసెస్: శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు, పేషంట్ల సేవకు, వంట, ఇంటిపని, బేబీ కేర్ పురుషులు/స్త్రీల వర్కర్స్ పంపించబడును: 8143863833, 8143873833

WANTED
■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, P.G చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కూడా ఉంది. 8712180064
■ గుంటూరు YPD సంస్థలైన B.Sc నర్సింగ్ కాలేజిలో పనిచేయుటకు M.Sc, B.Sc ఫ్యాకల్టీ మరియు వార్డెన్లు, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9440884200, 9346925687

అయోధ్య ఎడ్యుకేషనల్ హబ్
లాంగ్ లీజ్
కాలేజ్/ స్కూల్స్‌కి 5 ఫ్లోర్స్ ఉన్న 5 బిల్డింగ్స్ లాంగ్ లీజ్ for next Academic year @ గోరంట్ల, అమరావతి రోడ్డుకి 500 మీటర్స్ దూరంలో త్వరలో కన్‌స్ట్రక్షన్ ప్రారంభం.
★ Five different blocks with hostel ★ Ground water ★ Canteens ★ Stationary shop ★ Open space for play area ★ One building for staff stay on rent ★ Plenty of open Greenary ★ Security ★ 50 Meters to LAM Agricultural College ★ 33, 40 ft roads.
లీజ్‌కు కావలసిన వారు బిల్డింగ్ డిజైన్ మరియు ఇతర మార్పులు కొరకు కాంటాక్ట్
9502168948

■ ప్రముఖ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు అనుభవం+ ANM, GNM అర్హత సర్టిఫికెట్ గల నర్సులు కావలెను. సంప్ర: 9291684597
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736926
■ గుంటూరు అరండల్‌పేట 6వ లైనులోని మా జ్యూయలరీ షోరూమ్ నందు వర్క్ చేయుటకు ఆకర్షణీయమైన స్త్రీలు కావలెను. ఇంటర్ ఆపైన అనుభవం గలవారికి ప్రాధాన్యత. 8099677773, 0863-2233370
■ గుంటూరు సిటీ పలకలూరు రోడ్, పిడుగురాళ్ళలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె:ఫీల్డ్ ఆఫీసర్స్, లేడీ గార్డ్స్ కావలెను. జీ: 13000- 25000/- PF, ESI, 1 సం॥ Exp, Q: 10th P/F. 9100097782
■ Wanted Male Story Keepers Qualification Any Degree Need System Knowledge Salary upto: 15000/- Timings: 6 AM to 4 PM, Sunday Holiday. Place of Work Guntur. Contact: 8978480430
■ Managers Required Male for a Reputed Company, Salary: 11000+ Inc, Q: B.Tech/ Degree, able to Speak English. Ph: 6281403319
■ ప్రముఖ సంస్థ గుంటూరు నందు పనిచేయుటకు డ్రైవర్స్, టెలికాలర్స్, ఆఫీస్‌స్టాఫ్, మార్కెటింగ్ సిబ్బంది పురుషులు/మహిళలు కావలెను. జీతం + అలవెన్సులు: 9000369657, 6305122366
■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్లను చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561
■ సిరి మహిళా సాధికారిక వెల్ఫేర్ సొసైటీ నందు ప్రోగ్రామ్‌మేనేజర్‌గా వర్క్‌చేయుటకు అభ్యర్థులు కావలెను. Qul:MSW. Resume ను smswsgunturti@gmail.com కు పంపగలరు: 7989927865, 9394726972
■ Need Recovery Executives & Lady Tele Caller's Guntur. Local candidates only Freshers only. Salary 9k & 15k, petrol and incentives additional. 8074367613, 6304535031
■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టూ డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9603729554
■ Wanted Co-Ordinator's to work in a Christian Organization. Salary: 25,000/- ✆ 8618178750

■ మా ఆఫీసు తరుపున విజయవాడ నగరంలో ఫీల్డ్ వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. 8686583557
■ గుంటూరు సిటీలో 12గం॥ డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. అర్హత: 10th, ఆకర్షణీయమైన జీతం+PF+ESI కలదు. సంప్ర॥ 7731864444, 9246784654
■ గుంటూరు సిటిలో వర్క్‌చేయుటకు లేడీ టెలికాలర్స్, కన్వర్షేషన్, కంప్యూటర్ వర్క్‌కు 70 కావలెను. నో టార్గెట్స్, జీ: 8-13వేలు P/T, F/T స్పాట్ జాయినింగ్. 7780169456, 9985212954
■ తెనాలిలో గల (Amazon లాజిస్టిక్స్) నందు పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీతం+ కమీషన్ 15000-30000: 7989939196, 7386214432
■ విలేకర్లు కావలెను. ఆంధ్రావైబ్ దిన పత్రిక & ఛానల్‌కు జిల్లా, డివిజన్ నిర్వాహణ, ప్రతివార్త, క్లిప్పింగ్‌కు పారితోషికం. యాడ్స్ స్టాఫ్.. మంచిజీతం + అక్రిడేషన్ సం॥ ✆ 94919 57882. ధనరాజ్.
■ గుంటూరు నగరంలో బట్టల కంపెనీ నందు పనిచేయుటకు ఓవర్ లాకింగ్ మెషిన్ నడపటంలో అనుభవం ఉన్నవారు కావలెను: 8499999979
■ వర్క్ ఫ్రం హోమ్ : డిజిటల్ వర్క్, వయస్సు: 18 to 55 మధ్య. Qul : 10th / ఇంటర్/ డిగ్రీ, ఆపైన, Part / Full అవకాశం. Deenamai ✆ 95 15 55 47 48
■ వశిష్ట అసోసియేట్ నందు 10th to Inter అభ్యర్థులు స్త్రీ/పు అర్జంటుగా కావలెను. జీతం: 18K + Online are Available ✆ 87901 39024.
■ ప్రముఖ బ్యాంకు మరియు కార్పొరేట్ సంస్థయందు పర్మినెంట్ వర్క్ చేయడానికి ఫిమేల్ స్టాఫ్ ఆకాశం. T.L, H.R, మేనేజర్స్ ఏదైనా డిగ్రీ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ఇవ్వబడును. జీ: 17K to 35K. ఇంట్రెస్ట్ ఉన్నవారు వెంటనే డిటెయిల్స్ వాట్సప్ చేయండి. Ph: 9885426966
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను వసతి+భోజనం జీ: 18K. Ph: 9640468899/9640258899
■ మార్టూరు బాపట్లజిల్లా శ్రీశారదా నికేతన్ పబ్లిక్ స్కూల్ (CBSE) నందు అనుభవం కలిగిన టీచర్స్ M.A Lit, B.A Lit ఇంగ్లీష్-1 B.Sc, B.Ed Maths-1 సెక్యూరిటీస్-2 కంప్యూటర్ ఆపరేటర్-1 మేల్‌వార్డెన్-1 సైకాలజిస్ట్-1 అర్జంట్‌గా కావలెను. ✆ 85001 44199

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (3 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.